# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా వేటగిరి శ్రీనివాసులు

**బాపట్ల-నవభూమి :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు బాపట్ల జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా వేటగిరి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల విస్తృత కార్యవర్గ సమావేశానికి పమిడిబోయిన రామాంజనేయులు అధ్యక్షతన సి పి ఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు నిర్వహించాలని బాపట్ల జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణాన్ని బలోపేతం చేయాలని పేదవారికి కష్టపడి జీవించే వారికి అండదండగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముందుండి ఉద్యమించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని, చట్టంలో ఉన్నది ఉన్నట్టుగా అమలు చేయకుండా వారి స్వప్రయోజనాల కోసం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగాలుస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు. సమావేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ముత్తిరెడ్డి శ్రీనివాస్, జల్దీ రత్నకుమారి, పొట్లూరి అంకమ్మరావు, మాదాల ఎల్లమందయ్య, ఏసుబాబు,సరోజినీ తన్నీరు ర్యాన్, దోనెపూడి రవి తదితరులు పాల్గొన్నారు.




# గుజరాత్ విమాన ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

### విమాన ఘటన అత్యంత బాధాకరం

### మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సానుభూతి



**అనంతపురం జూన్ 13 నవభూమి :**గుజరాత్ రాష్ట్రం విమాన ప్రమాద ఘటనపై శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి లండన్ కు బయలుదేరిన ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే ఒక్కసారిగా కూలిపోవడం, ఆ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ తో పాటు 242మంది ప్రయాణికులు, 10మంది క్రూ సిబ్బంది, ఇద్దరు పైలెట్లు, ఉన్నారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసిందన్నారు. దాదాపు 250 మందికి పైగా ప్రయాణికులు, మెడికల్ కళాశాలలోని మెడికోలు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, మృతులకు సంతాపాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

# మాడుగుల వెలుగు ఏపిఎంగా రమణి కుమారి నియామకం



**మాడుగుల జూన్ 14 నవభూమి :**మాడుగుల : మండలం వెలుగు ఏపిఎంగా గొన్నా బత్తుల రమణి కుమారి శుక్రవారం నియమకమయ్యారు. ఈమె అనకాపల్లి డిఆర్డీఏ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఏపిఎం పని చేస్తున్న అప్పల నరసమ్మ బదిలీపై కోటవురట్ల మండలానికి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని గ్రూపుల బలోపేతానికి , ఆదాయ వనరులు పెంచేందుకు , చర్యలు తీసుకుంటానని చెప్పారు. ముఖ్యంగా మహిళా మార్ట్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**మాడుగుల జూన్ 14 నవభూమి:**మాడుగుల : మాడుగుల జిల్లా పరిషత్ బాలి కొన్నత పాఠశాల లో , ఆవరణలో టైప్ 4 కేజీబీవీ వసతి గృహం లో 9,10,ఇంటర్ రెండు సంవత్సరాల్లో ప్రవేశాలకు బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బి.దేవుడమ్మ , పాండు రంగారావు శుక్రవారం తెలిపారు. ఈ నెల 30 వ తేది లోగా అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయు లకు అందజేయాలని చెప్పారు. ముఖ్యంగా అనాథలకు , వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# మాదకద్రవ్యాలు నివారిద్దాం మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం



**బాపట్ల – నవభూమి :**మాదకద్రవ్యాలను నివారించి మెరుగైన సమాజాన్ని నిర్మించాలని ఎస్ఐ రవీంద్ర అన్నారు. శుక్రవరం నాడు ఈగల్ సెల్ సభ్యులతో కలిసి డ్రగ్స్ వద్దు అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందని దీనివలన ఎందరో యువత చెడు మార్గంలో నడుస్తున్నారన్నారు. వ్యసనాలకు అలవాటు పడి తల్లిదండ్రులను ఇబ్బందులు గురి చేస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్న యువతకు మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఈగల్ సేల్ సభ్యులు మాదకద్రవ్యాల నివారణపై కరపత్రాలు ముద్రించి ప్రజలలో అవగాహన కల్పించడం శుభ పరిణామం అన్నారు. పిల్లల పట్ల తల్లితండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు వారి నడవడికను గమనించాలని చెడు మార్గంలో పయనిస్తున్న పిల్లలను, విద్యార్థులను మార్చవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ఇన్చార్జి దుర్గాప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

# చీరాల కుప్పడం సిల్క్ చీరలకు జాతీయ స్థాయి గుర్తింపు

### 18న ఢిల్లీలో అవార్డు ప్రదానం

**చీరాల, జూన్ 13 (నవభూమి) :**ఆంధ్రప్రదేశ్ చేనేతకు గర్వకారణంగా చీరాల కుప్పడం సిల్క్ చీరలు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాయి. ఈ చీరలు జాతీయస్థాయి ఉత్తమ హస్తకళ ఉత్పత్తిగా ఎంపికై, భారత ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక అవార్డుకు అర్హత సాధించాయి. ఈ నెల 18వ తేదీన న్యూఢిల్లీలో జరగనున్న కార్యక్రమంలో కలెక్టర్ వెంకట మురళి ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం అధికారిక ప్రకటన ద్వారా అధికారులు వెల్లడించారు. కుప్పడం చీరాల ప్రత్యేకత, నాణ్యత, నైపుణ్యం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం పట్ల చేనేత కార్మికులు, ఉత్పత్తిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "ఇది మా పోరాటానికి, కళకు వచ్చిన గుర్తింపు. దేశస్థాయిలో గుర్తింపు రావడం గర్వకారణం" అని చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.



### 14వ తేదీన 'అనంత'లో

# దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం

- ◆ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహణ
- ◆ లోటుపాట్లు లేకుండా తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలి
- ◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, జూన్ 13 నవభూమి :**ఈనెల 14వ తేదీన అనంతపురం నగరంలో దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమం కోసం లోటుపాట్లు లేకుండా తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈనెల 14వ తేదీన దివ్యాంగులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్రలో భాగంగా నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు దివ్యాంగులతో నిర్వహించే రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. యోగా చేసేందుకు వీలుగా పెరేడ్ గ్రౌండ్లో మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకోసం దివ్యాంగులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆయా మండలాలు, గ్రామాల నుంచి దివ్యాంగులను తీసుకువచ్చేందుకోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, వారిని జాగ్రత్తగా తీసుకువచ్చి, తీసుకువెళ్లేలా ఎక్కడ సమస్య రాకుండా అధికారులు పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ ఐడి కార్డులను ధరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళిక పూర్తిగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఉదయం 6:30 గంటలకల్లా పెరేడ్ గ్రౌండ్ కి చేరుకోవాలన్నారు. ఎలాంటి పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, సెక్యూరిటీ పకడ్బందీగా ఉండాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు వ్యక్తిగతంగా సమాచారం ఇచ్చి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని,



ప్రోటోకాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. గ్రౌండ్ లో 4 ఎల్ఈడి స్క్రీన్స్, 10 మొబైల్ టాయిలెట్స్, మైక్ అరేంజ్మెంట్స్ చేయాలని సూచించారు. ఒకవేళ వర్షం వస్తే నగరంలోని ఇండోర్ స్టేడియంలో కార్యక్రమం నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యోగా చేయడం ద్వారా కలిగే ఉపయోగాలు గురించి దివ్యాంగులకు, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేసేలా యోగాసనాలు చేయించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వారికోసం టిఫిన్, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. గ్రౌండ్లో మెడికల్ క్యాంపులు, 108 వాహనం ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొనే వారికి అందించేందుకు సర్టిఫికెట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం కోసం నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి దివ్యాంగుల యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు కోసం ఈనెల 14వ తేదీన మండలాలు, మున్సిపాలిటీలలోని సచివాలయాల్లో ట్రయల్ రన్ గా వెన్యూ రిహార్సల్స్ చేయాలని, ఈ విషయమై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మానిటర్ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆయుష్ అధికారులు, యోగా గురువులు, తదితరులు పాల్గొన్నారు.

### ఖరీఫ్‌లో పకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ

# కూరగాయలు సాగును ప్రోత్సహించండి

**అమలాపురం. జూన్ 13. (నవభూమి ప్రతినిధి):** కోనసీమ జిల్లాలో ప్రకృతి సేంద్రియ వ్యవసాయం పాడి పరిశ్రమ అభివృద్ధి, కాలువ గట్లపై ఉపాధి అనుసంధా నంతో కూర గాయల సాగు ఖరీఫ్ సీజన్లో స్వర్ణ వరి వంగ డాలు బదులు వరి పంట నిటారుగా నిలబడి ఉండే 1318 వరి వంగడాన్ని ప్రోత్సహించడం అనే ముఖ్యమైన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రానున్న రుతుపవనాలు నేపథ్యంలో ముందస్తు సన్నద్ధతపై వ్యవసాయ వశసంవర్ధక, ఉద్యాన నరేగా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్లో ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహి స్తూ సేంద్రీయ ఉత్పత్తుల ద్వారా మానవుల జీవన ప్రమాణాల మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. ఉపాధి అను సంధానంతో కాలువ గట్లు అభివృద్ధి చేసి కూర గాయలు సాగును ప్రోత్సహించడం పాడి పరిశ్రమ అభివృద్ధికి పశువుల యూనిట్లు పశుగ్రాసం అభివృద్ధికి చర్యలు గైకొనాలని సూచించారు. పశుసం వర్ధక శాఖ అధికారులు మీరు జాతి పాడిప శువులను అందించే దుకు వివిధ కార్పొరేషన్లు బ్యాంకుల ద్వారా రాయి తీతో కూడి న రుణాలు ఇప్పించడం పాడి పరిశ్రమగా అభివృద్ధికి పాటుపడాల న్నారు. పశుగ్రాసం అభి వృద్ధికి నరేగా అనుసంధా నంతో చర్యలు గైకొనాల న్నారు. కోకో పంట సాగు ను నరేగా అనుసంధానం తో మూడు సంవత్సరాల పాటు ఎకరాకు మెటీరి యల్ ,వేతన కాంపోనెంట్ల కింద రూ 1, లక్ష 59,000 గ్రాంట్ గా అందిస్తుందని తెలిపారు. కొబ్బరి తోట ల్లో అంతర్ పంటలుగా కోకో సాగును కనీసం వెయ్యి ఎకరాలలో నరేగా అనుసంధానంతో ప్రోత్స హించాలని ఉద్యాన శాఖను ఆదేశించారు. కోకో సాగుకు అనువైన మండలాలలో రైతు సేవా కేంద్రాల ద్వారా లక్ష్యాలు నిర్దేశించి అంబాజీపేట ఉద్యాన విశ్వవిద్యాల యం


కలెక్టర్ మహేష్ కుమార్



సాగుకు చర్యలు చేపట్టాలని పశుగ్రాస విత్తనాల ను రాయితీపై అందించి పశుగ్రాసం, పశువుల కొట్టాల నిర్మాణం కొరకు నరేగా ద్వారా చర్యలు చేపట్టాలని. రైతుకు లాభ దాయకంగా ఉండే 13 18 వరి వంగ డాన్ని ఖరీఫ్ సీజన్లో ప్రతి మం డలంలో కనీసం 50% విస్తీర్ణంలో సాగు చేసేలా రైతులను అన్ని విధాల ప్రోత్సహించా లని. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సహజ సేంద్రియ వ్యవసాయం ద్వారా దిగుబడులు పెంచాలని పశుగ్రాసా లను పెంచుతూ పశువు లకు మేతగా వేయడంతో పాటు భూసారాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో పాడి పశువుల సంఖ్యను పెంచే దిశగా అధికారులు సమ న్వయంతో పాటుపడాల న్నారు. పశువుల యూని ట్ల కొనుగోలు సంబంధిం చి స్కేల ఫైనాన్స్ ను పెంచేందుకు చర్యలు గైకొంటామన్నారు. పశుగ్రాసం విస్తీర్ణానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికలను అధికారు లు సంయుక్తంగా రూపొం దించాలన్నారు. ఎం టి యు నిక్రా 1443 నూతన వరి వంగడాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు రెండు కేజీల వరి విత్త నాల ప్యాకెట్లను రైతుల కు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఉద్యాన అధికారి బివి రమణ, డ్వామా పిడి మధుసూదన్ పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు, ఎల్‌డిఎం కేశవ వర్మ, మూడు శాఖల సిబ్బంది పాల్గొ న్నారు.


### యోగా గురువు ధూళిపాళ్ల శైలజకి

# తాండ్ర అభినందనలు



**బాపట్ల నవభూమి :** బాపట్ల పట్టణం భీమవారి పాలెం లోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ ఆవరణలో సమగ్ర యోగా శిక్షణా కేంద్రం వారు పన్నెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని పదమూడవ సంవత్సరం లోకి దిగ్విజయంగా అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, యోగా నిర్వహించి ...సమగ్ర యోగా శిక్షణా బృందానికి శుభా కాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, బాపట్ల జిల్లా లోనే ప్రసిద్ధ యోగ గురువు గా పేరు గాంచిన ధూళిపాళ్ల శైలజ సమగ్ర యోగా శిక్షణా పేరుతో నిర్విరామంగా బాపట్ల , పరిసర ప్రాంతాల ప్రజలకు యోగా శిక్షణను నిస్వార్ధంగా అందిస్తూ 12 వసంతాలు పూర్తి చేసుకోవటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. 13 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సమగ్ర యోగా శిక్షణా కేంద్రం ముఖ్య గురువులు ధూళిపాళ్ల శైలజ తో పాటు సిబ్బందికి, యోగా అభ్యసిస్తున్న ప్రజలకు , విద్యార్థులకు శుభా కాంక్షలు తెలియ జేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర శిక్షణా కార్యక్రమాల్లోనూ , ర్యాలీలలోనూ చురుగ్గా పాల్గొంటూ ఎంతో మంది మహిళలకు , ప్రజలకు ఆదర్శంగా నిలబడిన యోగా గురువులు ధూళిపాళ్ల శైలజ తో పాటు ముత్తాయపాలెం జిల్లా పరిషత్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావులకు ఆంధ్ర





ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ప్రత్యేకమైన అభినందనలు తెలియ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తో పాటు బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు లను సమగ్ర యోగా శిక్షణా కేంద్రం తరపున శైలజ ముత్తాయపాలేం జిల్లా పరిషత్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు లు దుశ్శాలువాల తో సన్మానించారు. యోగా గురువులు ధూళిపాళ్ల శైలజ మాట్లాడుతూ దేశ సేవ చేసి వచ్చిన మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తో పాటు మాజీ సైనికులను సన్మానించి గౌరవించుకోవటం సంతోషదాయకం అని తెలియ జేశారు. ప్రముఖ సమాజ సంస్కర్త, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్వర్గీయ సావిత్రి భాయ్ పూలేనీ ఆదర్శంగా తీసుకొని యోగా శిక్షణ ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రముఖ యోగ గురువులు ధూళిపాళ్ల శైలజ కు జ్యోతిరావు పూలే సావిత్రి భాయ్ పూలేల జీవితగాధ పుస్తకాలను రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మరియు ముత్తయపాలెం ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు లు అందించారు.

# బదిలీ అయిన ముగ్గురు గ్రామ కార్యదర్శులు



**మాడుగుల జూన్ 14 నవభూమి :** మాడుగుల మండలంలోని పని చేస్తున్న ముగ్గురు గ్రామ కార్యదర్శులు బదిలీ అయినట్లు ఎంపిడిఓ కె.అప్పారావు శుక్రవారం తెలిపారు. వారిలో సత్యవరం గ్రామ కార్యదర్శి గా చీడికాడ మండలం దెబ్బపాలెం పంచాయితీ నుంచి శ్రీలత కార్యదర్శి నియమితులయ్యారు. పొంగలిపాక కార్యదర్శిగా బయ్యవరం నుంచి ప్రసాదరావు బాధ్యతలు చేపట్టారు. ఎల్ పొన్నవోలు కార్యదర్శి గా పోలేపల్లి నుంచి ఎం. ప్రదీప్ చంద్ర బాధ్యతలు చేపట్టారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్





**బాపట్ల-నవభూమి:**బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు పెద్దఎత్తున ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివచ్చారు. పెన్షన్ ల కోసం వృద్ధులు,వికలాంగులు,మహిళలు,ఉద్యోగాల కోసం యువత,సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చారు. అందరి నుంచి వినతులు, పిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు భరోసా ఇచ్చారు.

# తల్లికి వందనం నగదు జమ కావడంతో టీడీపీ నేతలు సంబరాలు

### దోసపాడులో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో భారీ సంబరాలు



**దెందులూరు జూన్ 13 నవభూమి :**తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూందని దీనిలో భాగంగా ఒక ఇంట్లో ఎంతమంది ఉన్నా వారందరికీ తల్లికి వందనం పథకం ద్వారా నగదు జమ అవడమే కూటమి ప్రభుత్వ గెలుపని దోసపాడు గ్రామ సర్పంచ్ గోరింక యేసుమణీ , గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొరింక యేసోబు, అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం దోసపాడు గ్రామపంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా తల్లికి వందనం నగదు డబ్బులు పిల్లల తల్లి ఖాతాలో పడడంతో ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి కాలువ డీసీ వైస్ చైర్మన్ దోసపాడు గ్రామ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు అత్తూలూరి చంద్రశేఖర్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,మోదూరి వెంకటేశ్వరరావు, బొల్లే రాము ,నెరుసు గంగా రాజు, పార్టీ ఉపాధ్యక్షుడు కొప్పర్తి రామకృష్ణ, పార్టీ కార్యదర్శి. ప్రసాద్, కళ్లెం ప్రసాద్ ,బొంతు శేఖర్,అత్తులూరి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# చెట్టు కొసలో వేలాడుతున్న మృతదేహం.. జార్లపాలెం శివారులో కలకలం



**జార్లపాలెం, జూన్ 13 (నవభూమి) :**అద్దంకి మండలం జార్లపాలెం గ్రామ శివారులో శు క్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం చెట్టుకు వేలాడి ఉండటం గమనించి గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అద్దంకి సీఐ సుబ్బరాజు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు పది రోజుల క్రితమే మృతిచెంది ఉండవచ్చని ప్రాథమికంగా పోలీసులు అంచనా వేస్తున్నారు. మృతుడి వయస్సు, పేరు, నివాస వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు వెల్లడించారు. పూర్తి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు తెలియజేస్తామని సీఐ సుబ్బరాజు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని అన్నారు.

## దందాలు చేస్తే ఉపేక్షించేదిలేదు



**బొబ్బిలి-నవభూమి** :ఎవరైనా దందాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ లాలం రామలక్ష్మి సమక్షంలో రెవెన్యూ అధికారులు, సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, ఇతర సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణ పౌరులందరికీ నాణ్యమైన, పారదర్శకమైన సేవలందించాలన్న లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తనకు ఎటువంటి కాసుల కక్కుర్తిలేదని, ఎవరి దగ్గరా ఎటువంటి కమీషన్లను ఆశించనని స్పష్టం చేశారు. ఎవరైనా దందాలు చేస్తే ఉపేక్షించబోనని హెచ్చరించారు. మధ్యాహ్న సమయాల్లో సచివాలయాలకు తాళాలు వేసి ఉంటున్నట్లు ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయని, ఈ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. రెవెన్యూ విభాగంపై వస్తున్న ఫిర్యాదుల పట్ల, సిబ్బంది పని తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ కచ్చితంగా ఉదయం 8 గంటలకు విధులకు హాజరు కావాలని, లేకుంటే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. సేవల్లో నాణ్యతను పెంచాలని సూచించారు. ఫైళ్లను పెండింగ్‌లో ఉంచుతున్న సిబ్బందిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణంలో చెరువుల సంఖ్య, వాటి లీజు వివరాలపై తనకు నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఆర్వో నాగరాజు, ఆర్ఐ సురేష్‌బాబు, సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల వద్ద అర్హులు అనర్హుల జాబితా

### ఎంపీడీవో సింగయ్య



**అద్దంకి, జూన్ 13 (నవభూమి)** తల్లికి వందనం పథకానికి అర్హులైన వారి జాబితా అద్దంకి మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల్లో ఉంచినట్లు మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో సింగయ్య శుక్రవారం వెల్లడించారు. అద్దంకి మండలవ్యాప్తంగా 5539 మంది అర్హులుగా గుర్తించబడినట్టు ఆయన తెలిపారు. అలాగే 492 మంది అనర్హులుగా గుర్తించబడ్డారని పేర్కొన్నారు. ఈ జాబితాల ప్రదర్శనతో సంబంధిత లబ్ధిదారులు తమ వివరాలను పరిశీలించి అభ్యంతరాలుంటే సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని ఆయన సూచించారు. ప్రజల సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని జాబితాలను మరోసారి పరిశీలించి ఈ నెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకుంటామని ఎంపీడీవో సింగయ్య తెలిపారు. పథకం లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయనున్నట్లు అన్నారు.

## ప్రమాదవశాత్తు గాయపడిన పారిశుద్ధ్య కార్మికుని పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం జూన్ 13 నవభూమి** :అనంతపురం నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికుడు సుంకన్న ప్రమాదవశాత్తు జరిగిన ఆక్సిడెంట్ లో గాయపడి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, విషయం తెలుసుకున్న వెంటనే అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పారిశుధ్య కార్మికుడికి భరోసా కల్పిస్తూ అండగా ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

### ఆర్డిఓ కేశవ నాయుడు అనంతపురం



**అనంతపురం జూన్ 13 నవభూమి** అనంతపురంనగరంలోనిఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ కేశవ నాయుడు అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వఅధికారులకు మొదటిగా అవగాహన కల్పించాలని వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే లింగ నిర్ధారణ కు పాల్పడే స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సెంటర్లలో ఆపరేషన్స్ నిర్వహించి లింగ నిర్ధారణకు పాల్పడేటువంటి డాక్టర్లను , చట్టాన్ని ఉల్లంఘించిన ఆసుపత్రి వారిని శిక్షించాలని ఆదేశించారు .ఇదే సమయంలో నిపుణులైన డాక్టర్ల సూచనలు ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్స్ కు సంబంధించిన మందులు అమ్మేటువంటి మందులు షాపులను గుర్తించి వాటిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమాన్ కు సూచించారు, అలాగే తనిఖీలు నిర్వహించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది, ప్రభుత్వ సర్వజనఆసుపత్రిడాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ అబార్షన్లకు మందులు వేసుకుని గవర్నమెంట్ ఆసు పత్రులకు చివరి నిమిషము నకు వచ్చి గర్భస్రావం అవుతున్నారు. అని ఆర్డిఓ కి వివరించారు .ఎవరైతే గర్భస్రావం మాత్రలు మందుల షాపులలో తీసుకుంటారో ఆ షాపులపై ఆకస్మిక దాడులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్,డాక్టర్ శంకర్ నాయక్ పీడియాట్రీషియన్, డాక్టర్ శ్రావణి పేథాలజిస్ట్, డాక్టర్ దుర్గేష్ ఆర్డిటి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనుమన్న, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఓ గంగాధర్ ,కే శాంతి లాల్ సిఐ, ఎన్జీవో రెడ్స్ నుంచి అనిత, డి ఐ వీఆర్వో ప్రభావతి, ఐసిడిఎస్ నుంచి సంధ్యారాణి, మానిట రింగ్ కన్సల్టెంట్ ఎం ఆషారాణి , సి వెంకటేష్ డిప్యూటీ హెచ్ ఈ ఓ పాల్గొన్నారు.

## శాంత్రి భద్రతలు, అరాచక శక్తుల విషయంలో రాజీ వద్దు

### 4వ పట్టణ నూతన సీఐ జగదీష్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన




**అనంతపురం జూన్ 13 నవభూమి** :శాంతి భద్రతల పరిరక్షణ, అరాచక శక్తులను కట్టడి చేయడంలో ఎక్కడా రాజీ పడవద్దని 4వ పట్టణ సీఐ జగదీష్ కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తాజాగా ఆయన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి.. మర్యాదపూర్వకంగా కలిశారు. 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న అంశాల గురించి చర్చించారు. ఎక్కడైనా సరే అధికార పార్టీ పేరు, నా పేరు చెప్పి హద్దులు మీరితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి స్వేచ్ఛగా పని చేయవచ్చన్నారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సీఐ జగదీష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# బ్యాంకర్లతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల -నవభూమి** :ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు 2025-26 ఆర్థిక సంవత్సరములో విస్తృతంగా రుణాలు ఇవ్వాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. గత సంవత్సరంలో రైతులకు ఒక లక్ష సీసీఆర్సి కార్డు లు జారీ చేయగా, అందులో కేవలం 23 వేల మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. ఈ సంవత్సరం లక్ష సీసీఆర్ సి కార్డుల మంజూరుకు లక్ష్యాలను నిర్దేశించారని, అందులో ఇప్పటివరకు 3,800 కార్డులు జారీ చేయడమైనదని ఆయన తెలిపారు. పాత సిసి ఆర్సి కార్డులను రెన్యువల్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు, సిసిఆర్సి కార్డు దారులకు 25-26 ఆర్థిక సంవత్సరంలో 200 కోట్లు రుణాలు ఇవ్వాలని, బ్యాంకు బ్రాంచీల ప్రకారం లక్ష్యాలను నిర్దేశించాలని జిల్లా కలెక్టర్ ఎల్డీఎంకు సూచించారు. పి యం సూర్యఘర్ పథకం అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో చొరవ చూపిస్తున్నారని, ఆ ప్రకారంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకులు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఈ పథకంలో స్వయం సహాయక గ్రూపు సభ్యులను చేర్చడమైనదని ఆయన తెలిపారు. ఈ పథకం అమలుకు భారత ప్రభుత్వం 78 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఎస్ ఎస్ జి సభ్యుల గృహానికి 3 యూనిట్లు స్థాపనకు నిర్దేశించడమైనదని, అందుకుగాను ప్రతి సభ్యునికి 78 వేలు సబ్సిడీ కింద వస్తుందని ఆయన తెలిపారు. దరఖాస్తుదారుడు వెండర్ను నిర్దేశించిన తర్వాత బ్యాంకులకు దరఖాస్తులు వస్తాయని, వాటికి వెంటనే లోన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. బ్యాంకులలో డిపాజిట్ మొత్తాలను జమ చేయుటకు డిఆర్డిఏ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడమైనదని, రుణాలను తిరిగి చెల్లించుటలో డిఆర్డిఏ శాఖ బ్యాంకులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రుణాల కొరకు బ్యాంకులకు లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకుల వారీగా లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలను ఆయన ఆరా తీశారు. జిల్లాలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ ఒకటే ఉన్నదని, అది ప్రైవేట్ బ్యాంకు కాదని ప్రభుత్వరంగ బ్యాంక్ అని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ మహారాష్ట్ర బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. జిల్లాకు 36 కిసాన్ డ్రోన్ యూనిట్ల ను లక్ష్యంగా ఇచ్చారని ఆయన తెలిపారు. ఒక్కొక్క యూనిట్ కు సుమారు 12 లక్షల ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. అందులో 50 శాతం లబ్ధిదారుడు బ్యాంకు కు డిపాజిట్ చేయాలని, 40 శాతం బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ఇందుకుగాను వారికి 80 శాతం సబ్సిడీ వస్తుందని ఆయన తెలిపారు. 36 యూనిట్ల గాను 33 యూనిట్లకు బ్యాంకులో అకౌంట్లు ఏర్పాటు చేశారని, అందులో 15 అకౌంట్లకు లబ్ధిదారులు చెల్లించాల్సిన మొత్తం డిపాజిట్ చెల్లించారని, మిగిలిన 18 యూనిట్లకు సంబంధించి ఇన్ ప్రిన్సిపల్ మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. తద్వారా లబ్ధిదారుడు డిపాజిట్ మొత్తం డిపాజిట్ చేయడానికి ఆసక్తి చూపుతారని ఆయన అన్నారు. డ్రోన్ యొక్క ఉపయోగాలు, పనితీరు పై వ్యవసాయ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఒక లక్ష 60 వేల మంది రైతులు ఉన్నారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కింద కౌలు రైతులను పంట బీమా చేయించాలని, బీమా వలన కలిగే ప్రయోజనాలను వివరించి వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద, బడుగు ప్రజలను అభివృద్ధిలోకి తీసుకుని వచ్చే విధంగా పి4 కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో అట్టడుగును ఉన్న 10 శాతం అత్యంత నిరుపేదలను ఆర్టిజిఎస్ ద్వారా తెలుసుకొని, వారిని బంగారు కుటుంబాలుగా పిలుస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 62 వేల బంగారు కుటుంబాలు






ఉన్నాయని ఆయన అన్నారు. 5 వేల మంది మార్గదర్శకులకు ఈ బంగారు కుటుంబాల వివరాలను అందజేసి వారి అభివృద్ధికి దోహదం పడుతున్నామని ఆయన తెలిపారు. ఇందులో జిల్లా అధికారులను మార్గదర్శకులుగా చేర్చడమైనదని, బ్యాంకు అధికారులు కూడా ఇందులో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నం దున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు,గేదెల బీమా కొరకు,పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలను కలిపి 7.51 లక్షల మందికి రుణాలు ఇచ్చి ఆయా ఉత్పత్తులు పెంచుకోవడానికి రూ. 15 వేల 820 కోట్లు రుణాలు ఇవ్వాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 13 వేల 444 కోట్ల వార్షిక లక్ష్యానికి 16 వేల 603 కోట్ల రుణం మంజూరు చేసినట్లు బ్యాంకర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, నాబార్డ్ డిడిఎం రవికుమార్, ఆర్బిఐ ఎల్డిఓ నవీన్ బాబు, యూనియన్ బ్యాంక్ రీజనల్ అధికారి మాధురి, ఎల్ డి ఎం శివకృష్ణ,వివిధ బ్రాంచీల బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

◆ యువతీ యువకులతో కిక్కిరిసిన ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం ◆ 5వేల ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్, 3500మంది హాజరు, 1450మందికి ఉద్యోగాలు ◆ 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న ఎమ్మెల్యే






**అనంతపురం జూన్ 13 నవభూమి** :అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉద్యోగాల జాతర కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి సారథ్యంలో స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయి కనిపించింది. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. మొత్తం 5వేల ఉద్యోగాలకు యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 3500మంది జాబ్ మేళాలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కేవలం అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 60 కంపెనీలు ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం ఇంటర్వ్యూల ప్రక్రియ వేగంగా సాగింది. మొత్తం 1450మందికి ఉద్యోగాలు వచ్చాయి. జాబ్ మేళా అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రతి ఒక్క అభ్యర్థి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే కంపెనీ ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలతో పాటు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని.. 1998లో నేను రెండున్నర వేల వేతనంలో ఉద్యోగంలో చేరానని.. ఇప్పుడు 1500మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఇంత సాధించానన్నారు. విధి నిర్వహణంలో రాత్రి 1గంట వరకు మేల్కొన్న తెల్లవారుజామున 4.45కి లేచి తన కార్యకలాపాలు ప్రారంభిస్తానన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని నివారిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నానన్నారు. అందుకే ఈ ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 7 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐటీ, ఫార్మా, మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 20లక్షల ఉద్యోగాల కల్పిస్తామన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆటోమొబైల్, సోలార్ ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయాన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇంటింటికీ ఒక సాఫ్ట్ వేర్ ఉండేలా చేశారని.. ఇప్పుడు ఇంటింటికీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ కావాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జిల్లాలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారని అందుకే సుమారు 60కంపెనీలతో ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడీఎం సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, నారాయణస్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, డి ఆర్ డి ఏ పి డి శైలజ, కమిషనర్ బాలస్వామి, కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. వాయిస్‌లు లక్ష్మీ( రెడ్డీస్ ల్యాబ్ ప్రతినిధి) - మేము చాలా చోట్ల జాబ్ మేళాలకు హాజరవుతుంటాం. కానీ ఈ స్థాయిలో జాబ్ మేళా ఎక్కడా నిర్వహించలేదు. ఇక్కడికి వచ్చిన యువతతో పాటు తమకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఇలాంటి ఏర్పాట్లు ఉంటే మేము ఎప్పుడైనా జాబ్ మేళాలో పాల్గొనేందుకు ముందుకొస్తాం. ఇంతటి చక్కటి ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు కృతజ్ఞతలువరలక్ష్మి(ఉద్యోగం వచ్చిన చంద్రహాసిని తల్లి) మా కుమార్తెకు ఉద్యోగం రావాలని చాలా కోరుకున్నాను. ఇక్కడికి వచ్చిన తర్వాత ఎలా ఉంటుందో అనుకున్నాను. కానీ చక్కటి ఏర్పాట్లు చేయడమే కాకుండా చాలా కంపెనీలు వచ్చాయి. మా కుమార్తెకు ఉద్యోగం కూడా వచ్చింది. ఇంత మందికి భోజనం పెట్టి.. జాబ్ మేళా నిర్వహించడం మామూలు విషయం కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలుపవన్ కుమార్‌లి (నార్పల మండలం) నేను నార్పల మండలం నుంచి వచ్చాను. గతంలో చాలా చోట్ల ఉద్యోగాల కోసం ప్రయత్నించాను కానీ రాలేదు. ఇక్కడ మంచి కంపెనీలు వచ్చాయి.





తొలి ఇంటర్వ్యూలోనే ఉద్యోగం వచ్చింది. బెంగళూరులో ఉద్యోగం అని చెప్పారు. చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలురవిచంద్రలి- (కళ్యాణదుర్గం) నేను కళ్యాణదుర్గం మండలం నుంచి వచ్చాను. ఇక్కడ ఆల్ట్రస్ట్ కంపెనీలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూలో పాల్గొన్నాను. నాకు ఉద్యోగం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. కరవు ప్రాంతంలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఎంతో మంది యువతకు ఉపయోగపడే విధంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. చంద్రహాసినిలి- నేను గతంలో ఉద్యోగాల కోసం చెన్నై, బెంగళూరుకు వెళ్లాను. కానీ ఉద్యోగం రాలేదు. డబ్బు కూడా బాగా ఖర్చైంది. మా క్వాలిఫికేషన్ తగిన విధంగా రెడ్డీస్ ల్యాబ్ లో ఉద్యోగం వచ్చింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. లిరేఖలి- నేను డిగ్రీ పూర్తి చేశాను. గత కొన్ని రోజులు ఉద్యోగం ప్రయత్నిస్తున్నాను. ఆర్ట్స్ కళాశాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జాబ్ మేళా ఉందని పేపర్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్నాను. ఇక్కడికి వచ్చాక మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి మా లాంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నాను.

# ఎస్సీ, బీసీల పక్షపతి మాధవరావు దేశాయ్

**ఎమ్మిగనూరు, జూన్ 13 (నవభూమి)**:ఇప్పటికీ ఎప్పటికీ ఎస్సీ, బీసీల పక్షపాతి మాధవ రావు దేశాయి అని ఆయన అనుచరులు అన్నారు. శుక్రవారం వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ, మాధవరావు దేసాయ్ ఎస్సీ, బీసీలను కించ పరిచారని కొంతమంది ఎస్సీ బీసీ నాయకులు అంటున్నారని, ఆయన వాళ్ళను కించపరిచినట్లు ఎక్కడైనా రికార్డులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రాయచూరులో ఏదో నాయకుని కలిశారని కొంతమంది అంటూ వెన్నుపోటు దారుడని చెబుతున్నారని, రాయచూరులో కలిసినటువంటి నాయకుడు తెలుగుదేశంలో ఉన్నటువంటి బీసీ నాయకులు కాదా అని, బీసీ నాయకులు కలిస్తే ఎందుకు బీసీ సోదరులు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. దేశాయ్ మాధవరావుకి బీసీ, ఎస్సీ సోదరుల ఏ మాత్రం కించపడితే మనస్తత్వం కాదని, మా నందవరం గ్రామంలో ఎస్సీ సోదరులు బీసీ సోదరులు కుటుంబ సభ్యుల్లో ఒకరుగా మాధవరావు దేశాయ్, ఉంటున్నారన్నారు. అలాగే ఇంకా నాలుగు సంవత్సరాలు అధికారం ఉంది కదా అని కొంతమంది ఎస్సి, బీసీలను రెచ్చగొట్టి వ్యాఖ్యలు చేయడం మానుకొని, ఆయన మాట్లాడిన మాటలను మరొక్కసారి విని, ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలిపారు. మధవ రావు దేశాయ్ జూనియర్ అని మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రెండుసార్లు స్టే తేచ్చరని, ఆ విషయాన్ని ఆయన బాధతో వీడియో, పత్రికా పరంగా విడుదల చేయడం జరిగిందని, అందులో కూడా ఏ నాయకుడిని పేరు ప్రస్తావని తీసుకురాలేదని, తన బాధను మాత్రమే వ్యక్తపరిచారన్నారు. దాన్ని కూడా



రాజకీయం చేస్తూ కొంతమంది నాయకులు పబ్బం గడుపుకోవడం చాలా సిగ్గుచేటుగా ఉందన్నారు. అలాగే నరసింహన్న మీరు ఎవరో చెప్పిన మాటలు విని మాధవరావును కించపరిచారని, మీరు టిడిపి, మీ భార్య ఇంతకుముందు సిపిఐ లో ఉన్నారు. కుటుంబంలోనే అలా ఉంటే ఇంత పెద్ద సముద్రం లాంటి టిడిపిలో ఓడుదుడుకులు, కోపతాపాలు, విమర్శలు ఉంటాయని మీరు అర్థం చేసుకోని, సమస్యకు పరిష్కారం చూపాలి కానీ ఇలా చిచ్చుపెట్టే మాటలు మాట్లాడడం సరే పద్ధతి కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఈరన్న, బోయ మోహన్, బోయ సుధానందా, వంకగడ్డ ఒలి సాబ్, శ్రీనివాసులు, సల్మాన్, నర్సింహులు, దావీదు, చాంద్ బాషా, పృథ్వీరాజు, హుసేని, చాంద్ బాషా, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో ప్రతిభా విద్యార్థులకు ఘన సన్మానం

**కర్లపాలెం, జూన్ 13 నవభూమి** :కర్లపాలెంలోని అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే సేవా కార్యక్రమంలో భాగంగా న్యూజివీడు ఐఐటీలో ప్రతిభ కనబరిచిన షేక్ రిహన్, పదవ తరగతిలో మండల ఫస్ట్ మార్కులు సాధించిన సయ్యద్ అల్తాఫ్‌లను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ సభ్యులు వీరిద్దరికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్ బాష, మాజీ ఎంపీటీసీ షేక్ బాజి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి షేక్ మస్తాన్ వలి, పఠాన్ కరిముల్లా, పఠాన్ మహబూబ్ ఖాన్, షేక్ జిలాని, షేక్ హబీబ్, సయ్యద్ అన్వర్, షేక్ నబి, రియాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు మెరుగైన విద్య సాధించాలన్న లక్ష్యంతో ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.



# నవభూమి

www.navabhoomi.in

7 హైదరాబాద్
శుక్రవారం
11,ఏప్రిల్ 2025


## విద్యాశాఖలో నూతన అధ్యాయం

**శృంగవరపుకోట-నవభూమి:** విద్యా శాఖలో నూతన అధ్యాయానికి మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుడుతున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం అందించారు. వీటితో పాటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యం ఎంత ముఖ్యమో.. విద్య అంతే విలువైనదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకానికి అందించే బియ్యం తినేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడేవారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఒబ్బిన సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు జీవన్‌నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండం మల్లేశ్వరరావు, నాయకులు జుత్తాడ రామసత్యం, చెక్క కిరణ్, అనకాపల్లి చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. వైద్య కళాశాల వసతి భవనంపై కూలడం మహా విషాదమన్నారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు దేశం బాసటగా ఉండాల్సిన సమయం ఇదని అన్నారు.



## డిఎల్‌డిఓగా జె వేణుగోపాల్ పదవీ బాధ్యతల స్వీకరణ



**అమలాపురం, జూన్13. (నవభూమి. ప్రతినిధి )**అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజనల్ అభివృద్ధి అధికారిగా జె వేణుగోపాల్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్‌ని .మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అభినందపూర్వకంగా ఆయనకు అందించారు అనంతరం కలెక్టర్ మహేష్ కుమార్ వేణుగోపాల్ తో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం జవాబుదారితనంతో వ్యవహరిస్తూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువలో ఉండాలని డివిజన్ అభివృద్ధిలో కీలకంగా బాధ్యతలు పోషించాలని టి.ఎల్.డి.ఓ. వేణుగోపాలకు సూచించారు అనంతరం ప్రజలకు చేరువలో ఉండి డివిజన్ అభివృద్ధిలో కీలకంగా బాధ్యతలు నిర్వహిస్తానని వేణుగోపాల్ తెలిపారు.

## మాజీ మండల అధ్యక్షురాలు అనుమంతమ్మ మృతి

### నివాళులు అర్పించిన పలువురు నేతలు



**ఎమ్మిగనూరు, జూన్ 13 (నవభూమి):**నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ,బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, తల్లి తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షురాలు ఈడిగ అనుమంతమ్మ, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఎంపిపి అనుమంతమ్మ మృతి తెలుసుకున్న పక్షపూరి నేతలు తెదేపా నాయకులు చంద్రశేఖర్ చౌదరి, తిక్కరెడ్డి తమ్ముడు శ్రీనివాస రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్,కడిమెట్ల వీరుపాక్షిరెడ్డి,నాగరాజు గౌడ, కన్వీనర్ చిన్న రాముడు,సోమల గూడూరు వెంకటరామిరెడ్డి, గురురాజ్ దేశాయి,మాచపురం కాసీం వలి,రైస్ మిల్ నారాయణ రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి,మధుసూదన్ గౌడ్,మిటాయి నరసింహులు,ధర్మపురం గోపాల్,జగ్గాపురం చిన్న ఈరన్న,కలుగొట్ల కొండన్న గౌడ్,రామకృష్ణ రెడ్డి,జబ్బార్ తదితరులు సంతాపం తెలిపారు.


## సినీ నటుడు బాలకృష్ణను కలిసిన పలువురు టిడిపి నాయకులు





**దెందులూరు జూన్ 13 నవభూమి** :ప్రముఖ సినీ నటుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణను ఏలూరు జిల్లా జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు బొద్దేటి మోహన్ బాబు, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, పలువురు ప్రముఖులు కలిశారు.ఏలూరు కొత్త బస్టాండ్ దగ్గరలో వేగ జ్యువెలరీ వారి గ్రాండ్ ఓపెనింగ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ నటుడు, హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య చంటి , ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు , ఏలూరు మార్కెట్ యార్డు చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి , కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు తదితర ప్రముఖులు బాలకృష్ణ ను కలిశారు.

## పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు నవభూమి జూన్ 14** :ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరులో ఎంతో ప్రసిద్ధి చెందుతున్న ఆలయాల్లో ఒకటైన పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో పూజారులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదములు స్వీకరించారు.

## రామారావు గూడెంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**దెందులూరు జూన్ 13 నవభూమి** :తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి చర్యలు తీసుకుని విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనాన్ని నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని రామారావు గూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి రాజు అన్నారు. శుక్రవారం రామారావుగూడెం గ్రామంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి రాజు జనసేన భాజపా నాయకులు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పుస్తకాల అందించారు. మలక చర్లలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలిన కుమారి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వతనేని సుబ్బారావు, కొండా బ్రహ్మయ్య, వీరబోయిన వీరన్న, కొత్తపల్లి రాంబాబు, అలియాస్ రాము, రాజ బోయిన రమేష్ పాకనాటి గణేష్, నాగం గంగరాజు, పేరం ఏసుదాసు, కాలి గోపి, కాలి మణీ రాజు, కొత్తపల్లి చిన్న గంగరాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు దాసరి వీర్రాజు, తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

◆ చంద్రయ్య డ్రైన్ పరివాహక పంట పొలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ◆ స్థానిక రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము ◆ నియోజకవర్గంలో రైతాంగ సమస్యల పరిష్కారంపై ప్రణాళిక బద్ధ చర్యలు






**గుడివాడ జూన్ 13-నవభూమి:**రైతులకు పెద్దపీట వేస్తూ.. అనేక పథకాలు, రాయితీలను అందిస్తూ.. లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తూ.. వారి అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ పట్టణం కంకిపాడు రోడ్డులో గల చంద్రయ్య డ్రైన్ పరివాహక పంట పొలాల్లో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా పేద ఎరుకపాడు, బేతవోలు, పరివాహక రైతులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.పలు అంశాలపై రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము, వారికి ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.చంద్రయ్య డ్రైన్ కట్ట పటిష్టంగా లేకపోవడంతో వరదలు వచ్చిన ప్రతిసారి గండ్లు పడి పంటలు మునుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు.చంద్రయ్య డ్రైన్ పరివాహక రైతుల సమస్యలపై తనకు అవగాహన ఉందని.... కట్టపటిష్టానికి ఇప్పటికే 10 లక్షలతో అంచనాలు రూపొందించామని త్వరలో ఆ పనులు మొదలవుతాయని రైతులతో ఎమ్మెల్యే రాము అన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతాంగ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని ఎన్నికల ముందు వారి సమస్యలను ప్రత్యక్షంగా చూశానన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు.ఇప్పటికే ఆ దిశగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రణాళిక బద్ధ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి విజయవంతంగా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము అన్నారు.గత వైకాపా ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ సుబ్బారావు, కూటమి నాయకులు దారపు రెడ్డి మనీశ్వరరావు,దారపురెడ్డి శేషు, గూడపాటి రాజు,కడవకల్లు ఆంజనేయులు, మండపాక గంగయ్య, అనంతదాసు సుబ్రహ్మణ్యం, రాజనాల సురేష్, వాసుపల్లి ఉమ శంకర్,కటికల కళ్యాణ్, చిన్నబాబు ,ఆదం, మోహన్, కమల బాబ, బేతవోలు, ఎరుకపాడు, సి పూడి గ్రామాల రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

### ఆర్‌డిటి సంస్థ కోసం

# పాదయాత్ర చేస్తున్న మాజీ ఎంపీ

◆ 10 రోజుల్లో 130 కిలోమీటర్లు నడిచిన వైనం ◆ పేద ప్రజల ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్
◆ ఎఫ్‌సిఆర్‌ఎ రెన్యువల్ చేసేంతవరకు పాదయాత్ర ఆగదు ◆ అహ్మదాబాద్ ప్రమాద మృతులకు సంతాపం





**అనంతపురం జూన్ 13 నవభూమి బ్యూరో** :ఆర్‌డిటి పరిరక్షణ కోసం మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య కాళ్లకు బొబ్బలు వచ్చిన పాదయాత్ర చేస్తున్నారు. వైసిపి కార్యకర్తలు నాయకులు పలువురు ప్రజాసంఘాల నేతలు ఎన్జీవో సంఘాల నేతలు కాళ్లకు బొబ్బలు వచ్చాయి కొద్ది రోజులు పాటు విశ్రాంతి తీసుకుని పాదయాత్ర చేయాలని రంగయ్యకు చెప్పిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేసేంతవరకు పాదయాత్ర కొనసాగిస్తానని వారితో సున్నితంగా తిరస్కరించారు. గత పది రోజుల నుంచి కళ్యాణ్ దుర్గం నియోజవర్గం గొంచి తండా నుంచి ప్రారంభించిన తలారి రంగయ్య పాదయాత్ర నేటికీ పది రోజులు పూర్తి చేసుకుంది. పది రోజులలో 130 కిలోమీటర్లు పాదయాత్ర సాగించారు. ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేసేంతవరకు పాదయాత్ర ఆపే ప్రసక్తి లేదని చెప్తున్నారు. శుక్రవారం కంబదూరు మండలం చెన్నేపల్లి ,కర్తనపర్తి, నూతిమడుగు వరకు పాదయాత్ర కొనసాగింది. ఆయనతోపాటు కళ్యాణ్ దుర్గం వైసిపి రాష్ట్ర కార్యదర్శి బి తిప్పే స్వామి, కళ్యాణ్ దుర్గం వైసిపి నాయకులు ఉమామహేశ్వర నాయుడు పాదయాత్ర చేస్తున్నారు. ఆయనతోపాటు కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలోని ఆర్ డి టి లబ్ధిదారులు , ప్రజాసంఘాల నేతలు, అనంతపురం జిల్లాలోని పలు మండలాల నుంచి ఆర్ డి టి లబ్ధిదారులు పాదయాత్రలో పాల్గొంటున్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి ఆర్డిటి సంస్థకు వచ్చే విదేశీ నిధులకు అనుమతి ఇవ్వకుండా ఎఫ్‌సిఆర్ఏ రద్దు చేయడంతో ఆర్డిటి సంస్థ చేపట్టే కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలసి ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్నారని ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేయాలంటే అది వారితోనే సాధ్యమవుతుందని అన్నారు. కరువు జిల్లాలో ప్రభుత్వాలతో సమాంతరంగా ఆర్డిటి సంస్థ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మానవసేవే మాధవసేవ కు ప్రతిరూపం ఆర్డిటి సంస్థ అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలోని కాకుండా కర్నూలు కడప చిత్తూర్ ,ప్రకాశం, నెల్లూరు మహబూబ్ నగర్, శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్ జిల్లాలతో పాటు తెలంగాణ ప్రాంతంలో కూడా ఆర్డిటి సంస్థ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. దేశంలో భూకంపాలు, సునామి, ఇతర పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆ ప్రాంతాలకు ఆర్డిటి సంస్థ వారు వెళ్లి ఆ ప్రాంతాలలో నిరాశ్రయులైన ప్రజలకు గృహాలు నిర్మించడంతోపాటు వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.విన్సెంట్ ఫెర్రర్ అనంతపురము జిల్లాలో కరువు , పేదరిక నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా కళ్యాణ్ దుర్గం రాయదుర్గం ప్రాంతాల్లో తొలుత ఆర్డిటి సంస్థ సేవా కార్యక్రమాలు మొదలుపెట్టి జిల్లాలోని 63 మండలాల్లో విస్తరించడం జరిగిందన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎంతో కృషి చేశారన్నారు. వారి ఆశయాలను విన్సెంట్ ఫెర్రర్ కుమారుడు మంచో ఫెర్రర్, అన్ని ఫెర్రర్, విశాల ఫెర్రర్లు ఆ బాధ్యతలను బుజస్కిందలపై వేసుకొని అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా సమయంలో రోగులకు మెరుగైన వైద్యాన్ని అందజేసి వారి ప్రాణాలను కాపాడడంలో ఆర్డిటి సంస్థ చేసిన సేవలు అమోఘమన్నారు.అహ్మదాబాద్ లో విమాన ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు సంతాపంగుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకుతన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భారతదేశంలో ఇలాంటి ఘోరమైన సంఘటన జరగటం చాలా బాధాకరమని తెలిపారు. ఈ దుర్ఘటనలో దాదాపు 250 మందికి పైగా మరణించడం చూస్తే చాలా బాధనిపిస్తుంది అన్నారు. క్షతగాత్రులు కూడా త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మృతులు ఎక్కడ ఉన్న వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకున్నారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం

### తల్లికి వందనం పథకానికి ప్రజలు పులకింత




**మణికేశ్వరం, జూన్ 13 (నవభూమి):**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో కూటమి ప్రభుత్వం మరోసారి తన సంకల్పాన్ని నిరూపించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన “తల్లికి వందనం” పథకం కింద ప్రతి విద్యార్థి తల్లికి రూ.15,000 చొప్పున నేరుగా ఖాతాల్లో జమ చేయడాన్ని పురస్కరించుకుని, అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానికులు ఉద్వేగభరితంగా స్పందించారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఈ పథకం వర్తింపజేస్తున్న కూటమి ప్రభుత్వం మాటకు కట్టుబడి ఉందని హర్షం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ పథకం మరింత విస్తృతంగా అమలవుతోందని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకు మాత్రమే ‘అమ్మ ఒడి’ అందించిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 67,27,164 మందికి ఈ పథకాన్ని వర్తింపజేసిందని తెలిపారు. అంటే అదనంగా 24,65,199 మందికి ప్రయోజనం కలిగిందని చెబుతూ, ఇది చంద్రబాబు నాయుడి సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మోషే, మాథ్యూస్, రవి, బడావలి, ఆదినారాయణ, ప్రసాద్, తిమోతి, చినబాబు, అనీల్, మహేష్, శ్రీను, మంగయ్య, ఉస్మాన్, కాలేషా, రామారావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

### ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



**అనంతపురం, జూన్ 13 : నవభూమి** :సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకులు వ్యాఖ్యలు చేస్తే కొమ్మినేనిపై కేసు ఎలా పెడతారంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమేనని అన్నారు. ఇటీవల డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో సాక్షికి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి ఏ సంబంధం లేకపోయినా.. వాటిని ఆపాదిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి సృష్టించారని పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్, ఆయన సతీమణి భారతిపై కూడా దుష్ప్రచారం చేశారన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించి రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలు పై దాడి చేశారని, తక్షణం వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులతో ఏడాదిగా రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టులో కూటమి ప్రభుత్వం కనీస నిబంధనలు పాటించలేదన్న విషయం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఈ తీర్పు కచ్చితంగా చెంపపెట్టని, కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ముమ్మాటికీ అక్రమ అరెస్టే అని తేలిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న సుప్రీం వ్యాఖ్యలు రాష్ట్రంలో పరిస్థితికి అద్దం పడుతున్నాయని.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## నేడు గుండుగోలనులో యోగాంధ్ర ప్రోగ్రాం

**దెందులూరు జూన్ 13 నవభూమి** :ఉంగుటూరు నియోజకవర్గం లోని భీమడోలు మండలం గుండుగోలను గ్రామపంచాయతీ లో గు రువారం యోగంధ్ర ప్రోగ్రాం సంబంధించి రేపు యోగ మాస్ డెమోనిస్ట్రేషన్ కార్యక్రమం ఉదయం 8.00 గంటలకు యోగ కార్యక్రమంలి మన గుండుగొలను గ్రామ పంచాయతీలి కార్యాలయం దగ్గర లిపంచాయతీ కార్యదర్శి వారిలి ఆధ్వర్యంలో లియోగ కార్యక్రమంలి నిర్వహించబడునని భీమడోలు పంచాయతీ కార్యదర్శి వి తనుజా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు కూటమి కుటుంబ సభ్యులు డ్వాక్రాలుఅంగన్వాడీ కార్యకర్తలుహెల్త్ సిబ్బంది ః.చివాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారి లు, రెవిన్యూ సిబ్బంది మరియు వివిధ శాఖల ఉద్యోగులు లియోగ కార్యక్రమంలి పాల్గొనవలిసినదిగా కోరుచున్నాము .కనుక అందరు తప్పక లియోగ కార్యక్రమంలోలి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచునమాని గ్రామ పంచాయతీ-కార్యదర్శి,తానుగా తెలిపారు.

### ఆరోగ్యానికి మేలుచేసే యోగాభ్యాసంలో

# ప్రతిఒక్కర్ని భాగస్వాముల్ని చేయడమే కూటమి లక్ష్యం





**దెందులూరు, జూన్ - 13 నవభూమి** :ఆరోగ్యానికి మేలుచేసే యోగాభ్యాసంలో ప్రతిఒక్కర్నీ భాగస్వాముల్ని చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇదేక్రమంలో ఇటు ఏలూరు జిల్లాలో కూడా గ్రామాల నుండి మండలాల వరకు, మండలాల నుండి జిల్లాస్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తూ వస్తున్నారు. తాజాగా శుక్రవారం ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాలలో థీమ్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు, దెందులూరు ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వారు యోగాసనాలు వేశారు. వేదికపై యోగా మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలు వేస్తూ, అందరితో యోగాసనాలు వేయించారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన యోగా ముద్రాకృతులు విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిలో భాగమైన యోగాను ప్రపంచ దేశాలు ఆచరిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 8లక్షల 43వేల 302 మంది యోగాంధ్ర కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా భాగస్వాములయ్యేందుకు సిద్ధమయ్యారని, ఇందుకు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రధాని మోదీ యోగాను ప్రపంచ దేశాలకు పరిచేయం చేశారని, అటువంటి యోగాను రాష్ట్రంలో ఇంటింటికీ చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాంధ్ర





కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇదెంతో ప్రతిష్టాత్మక కార్యక్రమం అని, మరోసారి యోగాతో రాష్ట్రాలన్నీ ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేశారని ఆయన స్పష్టం చేశారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ యోగాపట్ల అందరూ అవగాహన పెంచుకునీ, యోగాసనాలు వేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపర్చుకోవచ్చునన్నారు. విశాఖపట్నంలో ఈనెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ జెసి పి. ధాత్రిరెడ్డి, ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు, దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు మామిళ్లపల్లి పార్ధసారధి, గారపాటి రామసీత, కో-ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు...

నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ శుక్రవారం 11,ఏప్రిల్ 2025

# ఇక్కడి బియ్యం ఎక్కడెక్కడికో..



**రాజాం, జూన్ 12(ఆంధ్రజ్యోతి):**డిపోల ద్వారా రేషన్ పంపిణీతో అక్రమాలకు చెక్ పడుతుందని ప్రభుత్వం చెబుతోంది. అందులో భాగంగానే తిరిగి డిపోల ద్వారా రేషన్ పంపిణీని ఇటీవలే ప్రారంభించింది. అంతలోనే క్షేత్రస్థాయిలో రేషన్ బియ్యం పక్కదారి పడుతూ విశాఖలో భారీగా దొరకడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.

పైగా నేరుగా గోదాముల నుంచి మిల్లులకు బియ్యం తరలిపోతుండడం విస్తుగొలుపుతోంది. వాస్తవానికి జిల్లాలో పౌరసరఫరాల వ్యవస్థలో నకిలీ మకిలీ ఇంకా పోలేదు. గతంలో డిప్యూటేషన్‌పై పనిచేసిన పౌరసరఫరాల అధికారిణిపై చాలా ఆరోపణలు వచ్చాయి. వాటిపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి విచారణకు కూడా ఆదేశించారు.జిల్లాలో రేషన్ బియ్యం దందాను నియంత్రిస్తున్నట్టు యంత్రాంగం చెబుతోంది కానీ కేసులు, పట్టుబడిన సరుకును చూస్తే అది ఒట్టి మాటగా తేలిపోతోంది. విజిలెన్స్ గణాంకాలను పరిశీలిస్తే నమ్మలేని నిజాలు బయటపడుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 20 వరకూ కేసులు నమోదుచేసి 40 మంది వరకూ అరెస్టుచేశారు. రూ.46.38 లక్షల విలువైన 1,019.44 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నట్టు తేలింది. ఇప్పటికీ రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు లేకుండా పోతోంది. బియ్యం మాఫియా ఆగడాలకు చెక్ పడడం లేదు. వైసీపీ హయాంలో రేషన్ బియ్యం దందా ఓ రేంజ్‌లో కొనసాగింది. ఇప్పటికీ మారలేదు. అప్పట్లో జిల్లా నుంచి కాకినాడ పోర్టుకు బియ్యాన్ని అక్రమంగా తరలించేవారు. జిల్లాలో ఓ 16 మంది వరకూ దళారులు ఉన్నట్టు అప్పట్లో ప్రచారం నడిచింది. వీరికి వైసీపీ పెద్దలు అండగా నిలిచేవారన్న విమర్శలున్నాయి.

## ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం

### డియంహెచ్ఓ డా.ఈబి.దేవి



**అనంతపురం, జూన్ 13 నవభూమి :**యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని డియంహెచ్ఓ డా.ఈబి.దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా అనంతపురం పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డియంహెచ్ఓ మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి తప్పకుండా హాజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగభూపాల్, లా ఆఫీసర్ చంద్రశేఖర్, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డాక్టర్ లాల్యానాయక్, డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, యోగా గురువులు కృష్ణవేణి, గురురాజారావు, ఆర్టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొఠారు ఆదిశేషు ఆధ్వర్యంలో జనసేన జెండా స్థూపం ఆవిష్కరణ




**దెందులూరు జూన్ 13 నవభూమి** :దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం కొండల రావుపాలెం గ్రామంలో దెందు లూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు ఆధ్వర్యంలో లిజనసేన జెండా స్థూపం ఆవిష్కరణలి కార్యక్రమం .15వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించడం జరుగు తుందని దెందులూరు జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు తెలిపారు. జనసేన శ్రేణుల బైక్ ర్యాలీ మరియు 5 గంటలకు లిజనసేన జెండా స్థూపం ఆవిష్కరణ జరగనున్నది కావున దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు,కార్యకర్తలు,వీరమహిళలు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యవలసిందిగా కోరుకుం టున్నామని దెందులూరుజనసేన పార్టీ కార్యాలయం దెందులూరు నియోజకవర్గం తెలిపింది.

## జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి

### మలేరియా అధికారి హుస్సేనమ్మ





**ఆత్మకూరు నవభూమి జూన్ 14** :ప్రస్తుత సీజన్లో వస్తున్న వ్యాధుల పట్ల జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ సూచించారు.శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఉన్న నెల్లూరు పాలెం ఎస్టి కాలనీ, బీసీ కాలనీలలో డోర్ టు డోర్ తిరిగారు. ఇళ్ల వద్ద నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. డెంగ్యూ మలేరియా చికెన్ గునియా తదితర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు క్లీనింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. అవసరమైన చోట బ్లీచింగ్ చల్లించాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆమెతోపాటు ఎంపీహెచ్ఈఓ ఎస్ సుధాకర్ , ఏఎన్ఎమ్ లు ఆశవాలంటీర్లు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి

### తాసిల్దార్ అనిల్ కుమార్



**ఆత్మకూరు నవభూమి జూన్ 14** :ఏ ఎస్ పేట మండలంలో ని పలు గ్రామాల్లో ఉన్న భూ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నూతన తాసిల్దారు కె అనిల్ కుమార్ తెలిపారు. ఏఎస్ పేట తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఏఎస్పేట మండలంలో రైతుల సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు డిప్యూటీ తాసిల్దారు వెంకటేశ్వర్లు , రీ సర్వే డ్యూటీ సతీష్ ,ఆర్ఐ మస్తాన్వలి విలేజ్ రెవెన్యూ అధికారులు సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు.

### కలెక్టర్‌గారు అక్రమ కట్టడాల కూల్చివేతల ప్రక్రియలో

# ముందున్న చిత్తశుద్ధి ఎక్కడ?

◆ ఏఅక్రమ కట్టడాలు కూల్చివేత మినహాయింపులు విషయంలో ఏ అధికారికి ఎంత వాటా అందిందో ! ◆ ఏచింతూరు మండల కేంద్రం మరియు చింతూరు డివిజన్లో ఎందుకు అక్రమ కట్టడాలు కూల్చివేత జరగటం లేదు



**చింతూరు నవభూమి :**సుప్రీంకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమణలు మరియు ఇతర ప్రభుత్వ భూములు, కాలువలు, చెరువులు, బరియల్ గ్రౌండ్లో లోని అక్రమ కట్టడాలను నాలుగు వారాల్లో తొలగింపు ప్రక్రియను పూర్తి చేస్తామని మొదట్లో ఎంతో చిత్తశుద్ధితో మాట్లాడిన జిల్లా కలెక్టర్ మరి కొన్ని రోజులకి కొంతమంది ఆదివాసి ద్రోహులైన ఆదివాసి ప్రజాప్రతినిధులు మరియు ఆక్రమదారులైనటువంటి గిరిజనేతరులు యొక్క అభ్యర్థులను పరిగణంలోకి తీసుకొని చాలా వరకి కూల్చివేత నిలిపివేసి గిరిజన యేతర అక్రమ కట్టడాలకు మినహాయింపు ఇవ్వటం వెనుక కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారుల ఉద్దేశం ఏమిటో బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రకటన ద్వారా కోరారు. చట్టం ఉల్లంఘనలో వున్న నాన్ ట్రైబల్ పై అధికారులకి, ప్రజాప్రతినిధులకి అంత ప్రేమ ఎందుకో ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన పత్రిక ముఖ్యంగా కోరారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం పకడ్బందీగా అమలు చేయాల్సినటువంటి అధికారులు, అమలకు చర్యలు తీసుకోవలసినటువంటి ప్రజాప్రతినిధులు నాన్ ట్రైబల్ కి కొమ్ముకాస్తూ, ఏజెన్సీ చట్టాలను నాన్ ట్రైబల్ కీ తాకట్టు పెట్టి ,అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు కాసులుకు కక్కుర్తి పడుతున్నారని ఆరోపణ చేశారు. ఒక జిల్లా కలెక్టర్ స్వయంగా మొత్తం కూలిస్తే నాన్ ట్రైబల్ వ్యాపారాలకు వాళ్ల నివాసాలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పటం ఎంతవరకు సబబు?, చట్టం ఉల్లంగించిన వాళు ు ఇక్కడ ఉన్నప్పటికీ వాళ్లని తొలగించకుండా కాపాడుకోవడం వాళ్లకి వత్తాసుగా కలెక్టర్ స్టేట్మెంట్ ఇవ్వటం ఆదివాసుల దురదృష్టకరమని, ఇటువంటి అధికారుల నిర్లక్ష్యం వలనే, మరియు స్థానిక అధికారుల చేతివాటంతోనే 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో చట్టానికి విరుద్ధంగా వలసలు పెరిగి నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు వ్యాపార సముదాయాలు వెలిశాయని ఇది ఆదివాసుల ఉనికికి ప్రమాదము అని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసి ప్రజాప్రతినిధులు ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన చట్టాల వైప లేక ఓట్ల కోసం గిరిజయేతురులు ఇచ్చే కాసులు కోసం కక్కుర్తి పడి ఆదివాసులకు మోసం చేస్తారో తెలపాలని డిమాండ్ చేశారు. ఒకపక్క అధికారులు వాళ్ల పని వాళ్లు చక్కగా చేసుకుంటూ పోతున్న సమయం లో ఆదివాసి ప్రజాప్రతినిధులు గిరిజనయేతరుల దగ్గర కొమ్ముకాస్తూ అధికారుల పనికి అడ్డుపడటం సిగ్గుమాలిన చర్యగా ఆయన విమర్శించారు.అలాగే చింతూరు డివిజన్లోని చింతూరు, ఎర్రం పేట ఐటీడీఏ పరిధిలో నోటీసులు ఇచ్చి హడావుడి చేసిన ఐటీడీఏ ,రెవిన్యూ ,పంచాయతీ అధికారులు,కొంతమంది నాన్ ట్రైబల్స్ స్వతగా ఒకటి రెండు రేకులు తీసేయగానే పూర్తిగా అక్రమ కట్టడాలను కూల్చకుండా ఆపివేయడం వెనక అంతర్యం ఏమిటో తెలియజేయాలని, ఎంత ముడుపులు ముట్టాయో తెలపాలని ప్రశ్నించారు. కోదాడ, రాజమండ్రి వంటి ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినటువంటి కొంతమంది గిరిజన యేతరులు ఐటీడీయే లోనీ పలు కాంట్రాక్టు పనులు చేస్తూ చింతూరు ఐటిడిఏ అధికారులను గుప్పెట్లో పెట్టుకొని తమకు నచ్చినట్టు పని చేయించుకుంటూ చివరికి ఆదివాసి చట్టాలు కూడా తూట్లు పొడుస్తూ గౌరవ సుప్రీంకోర్టు, హైకోర్టు వారి ఆదేశాలు కూడా అమలు కాకుండా చేయగలిగారంటే చింతూరులో ఉన్న బడా గిరిజనయేత్రుల యొక్క రాజకీయ బలం ,డబ్బు బలం ఎంతుందో అర్థమవుతుందని, వారి ముందు అధికారులు కూడా దిగదుడిపే అని అర్థమైందని అన్నారు. పంచాయతీ అధికారుల నుండి ఐటీడీఏ లో ఉన్న ఐఎయస్ అధికారులను సైతం తమ గుప్పెట్లో పెట్టుకుని గిరిజయేత్రులు చింతూరులో తమ ఉనికిని చాటుతున్నారని తెలిపారు. దీని మూలాన ఆదివాసీలకు, ఆదివాసి చట్టాలకు ఉనికి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. చింతూరు ఎర్రంపేట కేంద్రాల తో పాటు చింతూరు డివిజన్లోని వర రామచంద్రపురం, కూనవరం, ఎటపాక మండలాల్లో వున్న అన్ని అక్రమ కట్టడాలు తక్షణమే కూల్చివేత మొదలు పెట్టాలని లేకపోతే అధికారులకి చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి గ్రామం నుండి ఆదివాసీలు రెవెన్యూ ,పంచాయతీ, ఐటీడీఏ, జిల్లా అధికారుల కు మరియు ఆదివాసి ప్రజాప్రతినిధులకు అలాగే అక్రమ కట్టడం దారులైన గిరిజయేతరులకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రధాన న్యాయస్థానం ఆదేశాలను పక్కనపెట్టి అక్రమ దారులకు కొమ్ముకాస్తున్న అధికారులపై, అధికారులను తమ పని చేయకుండా అడ్డుకుంటున్నటువంటి ప్రజాప్రతినిధులపై కోర్టు ధిక్కరణ కేసులు నమోదు చేయాలని ఆయన ఈ సందర్భంగా పత్రికా పరంగా న్యాయస్థానాన్ని కోరారు.

## ఘనంగా పాస్టర్ బందెల లూథర్ వర్ధంతి

### తంతువులకు చీరలు పంపిణీ
### వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు





**పుల్లలచెరువు-నవభూమి:** పుల్లల చెరువు మండలం.అక్కపాలెం గ్రామ ములో బందెల లూథర్ మెమోరి యల్ ఫౌండేషన్ నిర్వహిం చారు. పులల చెరువు పలు గ్రామాలలో బందెల లూథర్ నిత్య జీవమును ఇవ్వగలిగిన దేవుని నిమిత్తము పోరాడి. సంఘములోనూ మండ లంలోని మంచి పేరు పొందిన సేవకుడు అని దేవుని సేవకులు కొనియాడారు ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ తండ్రి నేర్పిన బాటలోనే ఆయన కుమారులమైన మాకు నిత్య జీవము ఇవ్వగలిగిన వారిని మాకు పరిచయం చేసిన మా తండ్రి మరణం తీరని లోటు అని సంవత్సరములు గడిచిన మా మదిలో ఆయన సేవలను స్మరించుచున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మేముయర్రం గొండపాలెంలోని "సన్ జో సేవాలయ ఆశ్రమంలో" అన్నదానం చేసి తదనంతరం పుల్లల చెరువు మండలం అక్కపాలెం గ్రామం నందు లూథర్ జ్ఞాపకార్ధ కూడికకు సేవకులను ఆహ్వానించి అనంతరం 'వితంతు మహిళలకు చీరలు పంపిణీ' చేసిన ఫౌండేషన్ చైర్మన్ బందెల లింగయ్య , వైస్ చైర్మన్ నరసింహరావు, ఫౌండేషన్ సభ్యులు.

## మేదినరావుపాలెంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన టిడిపి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బాదంపూడి రమేష్ బాబు



**దెందులూరు జూన్ 13 నవభూమి** :ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుందని మేదినరావుపాలెం గ్రామస్తులందరూ ప్రభుత్వ పాఠశాలను అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మేదిన రావు పాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు, బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం మేదినరావు పాలెం గ్రామ పరిధిలోని కొవ్వలి వారి గూడెంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని మేదినారావు పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బాదంపూడి రమేష్ పరిశీలించారు. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందించిన పుస్తకాలను కిట్లను విద్యార్థులకు అందజేశారు. అంగన్వాడి టీచర్లు ప్రభుత్వ లక్ష్యాలు కనుగొనంగా పనిచేయాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిశీల పరిశుభ్రంగా ఉంచుతూ నాణ్యమైన పౌష్టికాహారాన్ని చిన్నాలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని బాదంపూడి రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వల వారి గూడెం ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్ సిబ్బంది ఉన్నారు

## బాధిత మహిళలకు వన్ స్టాప్ సెంటర్ ద్వారా మెరుగైన సహాయం అందించాలి





**దెందులూరు జూన్, 13 నవభూమి** :బాధిత మహిళల సహాయం కోసం ఏర్పాటుచేసిన వన్ స్టాప్ సెంటర్ కు సహాయం కోసం వచ్చిన మహిళలకు మెరుగైన సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలు, బాలలకు అందుతున్న సహాయ కార్యక్రమాలపై కలెక్టర్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గృహ హింహ, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, తదితర బాధిత మహిళలకు ఆశ్రయం కల్పించి, వారి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సహాయం అందించడం వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది బాధ్యత అన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు వారి సమస్యలను గుర్తించి, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, అవసరమైతే ఎఫ్.ఐ.ఆర్., నమోదు చేసి వారికి సత్వర న్యాయం అందించే దిశగా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది కృషి చేయాలన్నారు. గృహ హింహ, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు సమస్య బాధితులు టోల్ ఫ్రీ 112 నెంబర్ కి గాని, 9550351100, 9491195221 నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని, బాధితులకు ఉపయోగపడేలా ఈ ఫోన్ నంబర్లను అన్ని ప్రధాన కూడళ్లలో ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, 9వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతీ విద్యార్థినీ 10వ తరగతిలో చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా మహిళలు కుటుంబ తగాదాలతో ఇంటినుండి బయటకు వచ్చిన మహిళలు, ఇంటి సమస్యల కారణంగా పారిపోయి వచ్చిన బాలలకు కౌన్సలింగ్ ఇచ్చి వారి ఇంటికి పంపాలన్నారు. ఎటువంటి ఆధారం లేని మహిళలు, పిల్లలకు పునరావాస గృహాలకు తరలించాలన్నారు. బాధిత మహిళలు వారి కాళ్లపై వారు నిలబడేవిధంగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.సమావే శంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఐసిడిఎస్ పిడి శారద, డి ఆర్ డి ఏ పీడీ విజయరాజు, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సిహెచ్. నిర్మల, ఎల్డిఎం నీలాద్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

## వందనం పేరుతో అందలం ఎక్కి తల్లులకు ఎగనామం పెట్టిన కూటమి

### పిసిసి సభ్యుడు ఆర్ కృష్ణం రాజు



**అమలాపురం . జూన్13. (నవభూమి ప్రతినిధి):** ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలంటు వాగ్ధానాలు చేసి అవి అమలు జరపకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని పిసిసి సభ్యుడు రుద్ర రాజు గోపాలకృష్ణంరాజు ఆరోపించారు . శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూరాష్ట్రంలో విద్యార్థిని విద్యార్థులకు, తల్లికి వందనం పేరుతో నిధులు 13 వేల రూపాయలు మాత్రమే జమ చేయడం పట్ల ఆయన అభ్యంతరం తెలియజేశారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో ఒకే ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా వారికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున తల్లుల అకౌంట్లో జమ చేస్తామని ప్రకటించి అధికారం చేపట్టి ఇప్పుడు విద్యార్థుల తల్లులను ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. పాఠశాల ల అభివృద్ధి నిమిత్తం 2 వేల రూపాయలు మినహాయించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. పాఠశాలల అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ఉంటే ప్రభుత్వ నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలి తప్ప తల్లులకు ఇచ్చిన వాగ్ధానా న్ని అమలు చేయకుండా 2 వేల రూపాయలు తగ్గించటం విద్యార్థినీ విద్యార్థులమ నోభావాలు దెబ్బతీసినట్లుగా ఉందని గోపాలకృష్ణరాజు విమర్శించారు. విద్యార్థినీ, విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధిలోకి వెళ్ళాలి అని ప్రభుత్వం అనుకుంటే మిగిలిన 2 వేల రూపాయలు కూడా వెంటనే తల్లుల అకౌంట్ కి జమ చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

## సబ్సిడీ వరి విత్తనాలు అందించండి - సిపిఎం పార్టీ



**విఆర్‌పురం నవభూమి** :విఆర్ పురం మండలంలోవ్యవసాయసీజన్ ప్రారంభంఅవుతున్న దృష్ట్యా రైతాంగానికి సబ్సిడీ వరి విత్తనాలు అందించాలని సిపిఎం మండల కమిటీ ఒక ప్రకటనలో కోరింది.రేఖపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం రైతు సంఘ నాయకులు కుంజా నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు మాట్లాడుతూ వర్షా కాలం సమీపించి ఏరువాక సాగిస్తున్న సమయం వచ్చిందని ప్రభుత్వ అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి విత్తనాలు అందిస్తే ముందుగానే నారుమళ్లు పోసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు,పోడియం శ్రీరామమూర్తి, గుండుపూడి లక్ష్మణరావు,కారం సుందరయ్య, శీరపు తాతబాబు, వడ్లాది రమేష్,పులి బొజ్జి, తుర్రం బాబూరావు,కారం సత్తిబాబు,కదల కొండయ్య రెడ్డి, కమ్మచిచ్చు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## పిల్లలు బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం


### విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన తెదేపా నాయకులు



**ఎమ్మిగనూరు, జూన్ 13 (నవభూమి):**రాష్ట్రంలో పిల్లలు బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని హాలహర్వి గ్రామ టిడిపి అధ్యక్షులు ఎర్రన్న,టిడిపి నాయకులు తెలిపారు.నందవరం మండలం హాలహర్వి గ్రామంలో ఎంపిపిఎస్ (డిపిఈపి) పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్,టిడిపి గ్రామ అధ్యక్షులు యం ఎర్రన్న,టిడిపి సోషల్ మీడియా అధ్యక్షులు మణికుమార్,బూత్ కన్వీనర్లు,టిడిపి నాయకులు పాల్గొని పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డనే తన ప్రపంచంగా తన ఆశలకు నిలువుటద్దంగా భావించేవారు,ఆ తల్లులు 13,000 వేలు జమ అయిందని సందేశం వచ్చినప్పుడు ఆ తల్లి కళ్ళల్లో మెరిసే మెరుపు తన బిడ్డకు చదువుకు భవిష్యత్తుకు వేసిన తొలి అడుగుగా భావిస్తుంది.ఆ లక్షలాది తల్లుల కళ్ళలో ఆనందాన్ని గుండెల్లో భారాన్ని దింపి భరోసాని నింపిన మహానుభావుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని,కూటమి ప్రభుత్వం చదువుకోనే పిల్లలు కోసం మంచి పుస్తకాలు,బట్టలు,షూ్యస్,మధ్యాహ్నం భోజనంలో సన్న బియ్యం ఇస్తుందని అన్నారు. అలాగే ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు.కావున తల్లిదండ్రులు కూడా పిల్లలను పాఠశాలకు సక్రమంగా పంపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యరాజు,మహబూబ్ బాషా,శశికళ,బూత్ కన్వీనర్లు కిష్టప్ప,ఆనంద్, గ్రామ టిడిపి నాయకులు చిన్న దావీదు,ఏసేపు,బోయ బుడ్డ రంగన్న,ఇమ్మానియేలు, ప్రభాకర్, సంసోను,జయన్న, చిన్న,దేవపాల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





**దెందులూరు జూన్ 13 నవభూమి** :ప్రతీ నెల రెండవ శుక్రవారం జరిగే పట్టణ ఆరోగ్య పారిశుద్ధ్య మరియు పౌష్టిక ఆహార సమావేశంలో ప్రజలు పాల్గొని పారిశుధ్య పరిస్థితులు స్థానిక ఆరోగ్య కార్యకర్తకి ఆశ కార్యకర్తకి తెలియజేయాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక తంగళ్ళమూడి పట్టణ ఆరోగ్య కేంద్రం యాదవ్ నగర్ -2 సచివాలయంలో జరుగుతున్న %ఖనూచీజ% సమావేశానికి గోవిందరావు హాజరై మాట్లాడుతూ కమిటీ సమావేశంలో స్థానిక పారిశుద్ధ్య పరిస్థితుల గురించి గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు చూసి, గర్భిణీ స్త్రీలు పుష్టికాహారం గూర్చి, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, వ్యాధి నిరోధక టీకాల గూర్చి బరువు తక్కువ పిల్లలు గూర్చి చర్చించి తగు నిర్ణయాలు తీసుకోబడతాయి సూచించారు అనంతరం ప్రజలకు వర్షాకాలంలో సంభవించిపోయే సీజనల్ వ్యాధులపై అవగాహన కనిపించారు ముఖ్యంగా డెంగు మలేరియా జ్వరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్యకర్త విజయ శ్యామల, ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి,ప్రమీల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు